

## టు ద మూన్

‘స్టడీగా ఉంటే తప్ప దేన్నీ ఫొటో తీయను’ అంటాడు లేడీస్ టైలర్ సినిమాలో శవాల ఫొటోగ్రాఫర్ జంబులింగం! అభిరుచి కన్నా అవసరాల కోసం కెమెరాపట్టిన వాళ్లను ఉద్దేశించి విసిరిన వ్యంగ్యం ఇది. నష్టమైనా ఫర్వాలేదు ఇష్టమైన పని చేద్దామనుకునే ఫొటోగ్రాఫర్ పాస్కల్ ఫాక్వెట్‌కి ఇది అసలే నచ్చదు. ఆయన అరుదుగా ఫొటోలు తీస్తాడు. అరుదైనవే తీస్తాడు. కాంతి వేగంతో పోటీపడుతూ కనుచూపులోంచి జరిగిపోయే రాకెట్లను ఫొటోలు తీయడంలో ఆరితేరినవాడు. స్పేస్ ఎక్స్ ప్రయోగించిన ఫాల్కన్ రాకెట్ అంతరిక్ష వాహక నౌకను మోసుకుపోతున్న దారిలో చంద్రుడు తారసపడ్డప్పుడు తీసిన చిత్రం ఇది.